చదువు
10
e-mail: edc@eenadu.in
హైదరాబాద్
గురువారం జులై 27, 2023
ఈనాడు

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో

ప్రవేశానికి మ్యాట్

దేశంలోని విద్యాసంస్థల్లో ఎంబీఏ కోర్సు ప్రవేశానికి నిర్వహించే పరీక్షల్లో మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాట్) ఒకటి. దీన్ని ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) ఏడాదికి నాలుగు సార్లు నిర్వహిస్తోంది. సెప్టెంబరు- 2023లో నిర్వహించే పరీక్షలకు ఇటీవల ప్రకటన వెలువడింది. డిగ్రీ పూర్తిచేసుకున్న, చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్ష స్కోరుతో దేశవ్యాప్తంగా వివిధ సంస్థల్లో ఎంబీఏ, పీజీడీఎం తదితర కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు.

రిమోట్ ప్రోక్టర్డ్ ఇంటర్నెట్ బేస్డ్, కంప్యూటర్ బేస్డ్, పేపర్ ఆధారితం.. ఇలా కోరుకున్న విధానంలో మ్యాట్ పరీక్షను రాసుకోవచ్చు. వీటిలో కోరుకున్న రెండు విధాలుగా రాసుకునేందుకూ అవకాశమిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ), గీతం, ఐసీబీఎం, విజ్ఞాన జ్యోతి, ధ్రువ, శివశివానీ, విశ్వవిశ్వానీ.. తదితర సంస్థలు మ్యాట్ స్కోరుతో ప్రవేశం కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 600 సంస్థల్లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరడానికి ఈ స్కోరు ఉపయోగపడుతుంది.

పరీక్ష ఇలా...

లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, మ్యాథమెటికల్ స్కిల్స్, డేటా అనాలిసిస్ అండ్ సఫిషియన్సీ, ఇంటెలిజెన్స్ అండ్ క్రిటికల్ రీజనింగ్, ఇండియన్ అండ్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ అంశాల్లో ఒక్కో విభాగం నుంచి 40 చొప్పున 200 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. మ్యాథ్స్ విభాగంలో ప్రశ్నలు పదో తరగతి సీబీఎస్ఈ స్థాయిలో ఉంటాయి.

అర్హత: డిగ్రీ పూర్తిచేసినవాళ్లు, ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
దరఖాస్తు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా.
ఫీజు: పేపర్ / రిమోట్ ప్రోక్టర్డ్/ కంప్యూటర్ బేస్డ్ ఏదో ఒక విధానంలో రాసుకోవడానికి రూ.1950. రెండు విధాల్లో రాసుకోవడానికి రూ. 3100
- పేపర్ ఆధారిత పరీక్ష (పీబీటీ) రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఆగస్టు 29
రాతపరీక్ష తేదీ: సెప్టెంబరు 3
- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) రిజిస్ట్రేషన్ చివరి తేదీ: సెప్టెంబరు 12
పరీక్ష తేదీ: సెప్టెంబరు 17
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: పేపర్ బేస్డ్ హైదరాబాద్, కంప్యూటర్ బేస్డ్: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం.
వెబ్‌సైట్: https://mat.aima.in/

కేంద్ర స్థాయిలో ఎస్ఐ కొలువులు!

కేంద్ర సాయుధ దళాలైన బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఎస్ఎస్‌బీ, సీఐఎస్ఎఫ్‌లతోపాటు దిల్లీ పోలీస్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన విడుదలైంది. డిగ్రీ విద్యార్హతతో 1876 పోస్టులకు పోటీ పడొచ్చు. ఆన్‌లైన్ పరీక్ష, పీఎస్‌టీ, పీఈటీ వైద్య పరీక్షలతో నియామకాలుంటాయి. శిక్షణ అనంతరం విధుల్లో చేరిన మొదటి నెల నుంచే రూ.60 వేల వేతనం అందుకోవచ్చు.

జాతీయ స్థాయిలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లతోపాటు దిల్లీ పోలీస్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్ల ఖాళీల భర్తీకి ఎస్ఎస్‌సీ దాదాపు ఏటా పరీక్షలు నిర్వహిస్తోంది. ఇందులో ప్రతిభ చూపినవారు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్), సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)ల్లో దేశవ్యాప్తంగా విధులు నిర్వర్తించవచ్చు. దిల్లీ పోలీస్ పోస్టులకు అవకాశం వచ్చినవారు దిల్లీలోనే సేవలు అందించవచ్చు.

ఈ పోస్టులకు సొంత రాష్ట్రంలో పనిచేసే అవకాశం బాగా తక్కువ. ఇదొక్కటే ప్రతికూలత. వీరు ఆకర్షణీయ వేతనం, తక్కువ వ్యవధిలో పదోన్నతులు అందుకోవచ్చు. ముందు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి దేహదార్ఢ్య పరీక్షలు నిర్వహిస్తారు. వీటిలో విజయవంతమైనవారికి పేపర్-2 రాయడానికి అవకాశమిస్తారు. పేపర్-1, 2 రెండింటిలోనూ వచ్చిన మార్కులు కలిపి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం అర్హులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ఎలాంటి సమస్యలూ లేనివారికి శిక్షణకు తీసుకుంటారు.

శిక్షణ తర్వాత సబ్ ఇన్‌స్పెక్టర్లకు లెవెల్-6 రూ.35,400 మూల వేతనం లభిస్తుంది. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులతో వీరు సుమారు రూ.60 వేల జీతం పొందవచ్చు. 10-15 ఏళ్ల సర్వీస్‌తో ఇన్‌స్పెక్టర్ హోదాకు, అనంతరం అనుభవం, ప్రతిభ ప్రాతిపదికన అసిస్టెంట్ కమాండెంట్, డెప్యూటీ కమాండెంట్, కమాండెంట్, సీనియర్ కమాండెంట్ స్థాయికి చేరుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్ఐ పోస్టులకు సన్నద్ధమవుతున్నవారు ఈ పరీక్షను ఎదుర్కోవడం కొంత సులువే.

ఆన్‌లైన్ పరీక్ష

ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ వీటిలో ఒక్కో విభాగం నుంచి 50 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. సెక్షన్ల వారీ కటాఫ్ ఉంది. ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ నుంచి 200 మార్కులకు పేపర్-2 నిర్వహిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 200 ప్రశ్నలు వస్తాయి. రెండు పేపర్లలోనూ తప్పు సమాధానానికి 1/3 మార్కు చొప్పున తగ్గిస్తారు. పరీక్షలో అర్హతకు ప్రతి పేపర్‌లోనూ జనరల్ అభ్యర్థులు 30 శాతం, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ 25 శాతం, ఎస్సీ, ఎస్టీలు 20 శాతం మార్కులు పొందాలి. అర్హుల జాబితా నుంచి విభాగాల వారీ మెరిట్ ప్రాతిపదికన పోస్టులు భర్తీ చేస్తారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉంటే 4 నుంచి 10 మార్కులు అదనంగా పొందవచ్చు.

పీఈటీ

పురుషులు వంద మీటర్ల దూరాన్ని 16, మహిళలు 18 సెకన్లలో చేరుకోవాలి. 1.6 కి.మీ. పరుగును పురుషులు 6.5 నిమిషాల్లో, 800 మీటర్లను మహిళలు 4 నిమిషాల్లో పూర్తిచేయాలి. పురుషులు 3 ప్రయత్నాల్లో ఒక్కసారైనా 3.65 మీటర్ల దూరానికి దూకాలి. మహిళలు 3 ప్రయత్నాల్లో కనీసం ఒకసారి 2.7 మీటర్ల దూరం అధిగమించాలి. హైజంప్‌లో పురుషులు 1.2 మీటర్ల ఎత్తుకు 3 ప్రయత్నాల్లో ఒకసారైనా ఎగరాలి. మహిళలు 0.9 మీటర్ల ఎత్తుకు చేరుకోవాలి. పురుషులు షాట్‌పుట్ 3 ప్రయత్నాల్లో 16 ఎల్‌బీఎస్ (సుమారు 7.257 కి.గ్రా.) గుండు/ దిమ్మును 4.5 మీ. దూరానికి విసరాలి. మహిళలకు షాట్‌పుట్ మినహాయించారు. పీఈటీకి మార్కులు లేనప్పటికీ, నిర్దేశిత లక్ష్యాలు పూర్తిచేస్తేనే పేపర్-2కు అవకాశం ఉంటుంది.

ప్రశ్నలు ఏ విభాగాల్లో?

జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్: క్లాసిఫికేషన్, ఎనాలజీ, డేటా సఫిషియన్సీ, పజిల్స్, ఆల్ఫాబెట్స్ (వర్డ్ టెస్ట్), వెన్ డయాగ్రామ్స్, సిరీస్, డైరెక్షన్ అండ్ డిస్టెన్స్, మిస్సింగ్ నంబర్, కోడింగ్ డీకోడింగ్, ఆర్డరింగ్ అండ్ ర్యాంకింగ్ అంశాలను చదవాలి.

జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్: సైన్స్ అండ్ టెక్నాలజీ, వర్తమాన వ్యవహారాలు (జాతీయ, అంతర్జాతీయ), హిస్టరీ, జాగ్రఫీ, ఎకానమీ, పాలిటీలకు ఎక్కువ ప్రాధాన్యముంది.

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: డేటా ఇంటర్‌ప్రెటేషన్, ట్రిగనోమెట్రీ, సింప్లిఫికేషన్, రేషియో అండ్ ప్రపోర్షన్స్, జామెట్రీ, ఆల్జీబ్రా, ప్రాఫిట్ అండ్ లాస్, మెన్సురేషన్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంట్రెస్ట్, స్పీడ్, టైమ్ అండ్ డిస్టెన్స్, మిక్స్చర్ ప్రాబ్లమ్స్, నంబర్ సిస్టమ్ బాగా చదవాలి.

ఇంగ్లిష్ కాంప్రహెన్షన్: వొకాబ్యులరీ (క్లోజ్ టెస్టు, సినానిమ్స్, యాంటనిమ్స్, స్పెల్లింగ్, ఇడియమ్ మీనింగ్), ఇంగ్లిష్ గ్రామర్ (ఎర్రర్ స్పాటింగ్, ఫ్రేజ్ రీప్లేస్‌మెంట్, యాక్టివ్ పాసివ్ వాయిస్, డైరెక్ట్ ఇండైరెక్ట్ స్పీచ్), రీడింగ్ కాంప్రహెన్షన్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి.

ముఖ్య సమాచారం

ఖాళీలు: 1876. వీటిలో సీఏపీఎఫ్‌ల్లో 1714 ఉన్నాయి. (సీఆర్‌పీఎఫ్ 818, బీఎస్ఎఫ్ 113, ఐటీబీపీ 63, సీఐఎస్ఎఫ్ 630, ఎస్ఎస్‌బీ 90. దిల్లీ పోలీస్.. పురుషులకు 109, మహిళలకు 53).
అర్హత: ఏదైనా డిగ్రీ
వయసు: ఆగస్టు 1, 2023 నాటికి 25 ఏళ్లలోపు ఉండాలి. ఆగస్టు 2, 1998 ఆగస్టు 1, 2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో మినహాయింపు ఉంది.
శారీరక ప్రమాణాలు: పురుషులు 170, మహిళలు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎస్టీలైతే పురుషులు 162.5, మహిళలు 154 సెం.మీ. చాలు. ఊపిరి పీల్చిన తర్వాత కనీసం 85 సెం.మీ, పీల్చక ముందు 80 సెం.మీ. ఛాతీ విస్తీర్ణం పురుషులకు ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తులు: ఆగస్టు 15 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: రూ.వంద. మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు మినహాయించారు.
కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు: అక్టోబరులో నిర్వహిస్తారు.
పరీక్ష కేంద్రాలు: ఏపీ..గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, నెల్లూరు, చీరాల, విజయనగరం. **తెలంగాణ..** హైదరాబాద్, వరంగల్, కరీంనగర్.
https://ssc.nic.in/

సన్నద్ధత ఎలా?

- ప్రకటనలో సిలబస్ వివరాలు పేర్కొన్నారు. వాటిని క్షుణ్ణంగా చదవాలి. తొలిసారి ఈ పరీక్ష రాస్తున్నవారు ప్రాథమికాంశాల నుంచి సన్నద్ధత ప్రారంభించాలి.
- పాత ప్రశ్నపత్రాలను నిశితంగా గమనించాలి. ప్రతి విభాగంలోనూ అన్ని అంశాల నుంచీ ప్రశ్నలు వస్తున్నాయి. అందువల్ల సిలబస్ మొత్తం చదవడం తప్పనిసరి. ఎక్కువ ప్రశ్నలు వస్తోన్న అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇలాంటి వాటికి అధిక సమయం కేటాయించి, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.
- పాత ప్రశ్నపత్రాల నుంచి.. ప్రశ్నలు ఏ స్థాయిలో వస్తున్నాయి, సన్నద్ధత ఎలా ఉంది, ఏ అంశాలు మరింత లోతుగా అధ్యయనం చేయాలి, వేటికి ఎంత సమయం కేటాయించాలో స్పష్టత వస్తుంది.
- పరీక్షకు ముందు కనీసం 10 నమూనా పరీక్షలు రాయాలి. ఫలితాలు విశ్లేషించుకుని, సన్నద్ధతలో మార్పులు చేసుకోవాలి.
- సెక్షన్లవారీ కటాఫ్‌లు ఉన్నాయి. కాబట్టి ప్రతి విభాగంలోనూ కనీస మార్కులు పొందడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. కష్టమైన విభాగాలకు అదనపు సమయాన్ని కేటాయించుకోవాలి.
- ముందు పేపర్-1ను అధిక ప్రాధాన్యంతో చదవాలి. ఈ పరీక్ష తర్వాత ఉన్న వ్యవధిని ఫిజికల్ టెస్టులు, పేపర్-2 కోసం వెచ్చించాలి.
- పేపర్-2 మొత్తం ఆంగ్ల విభాగం నుంచే ఉంటుంది. ఇందులో సాధించిన మార్కులు విజయాన్ని నిర్ణయిస్తాయి. అందువల్ల దీనికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఆంగ్లంపై పట్టు తప్పనిసరి.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో జవాబులు గుర్తించడానికి ఎక్కువ సమయం అవసరమవుతుంది. ఈ విభాగంలో వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధిస్తే పరీక్షలో ఎక్కువ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలుగుతారు.
- వర్తమాన వ్యవహారాల్లో విజయానికి జనవరి 2023 నుంచి వివిధ రంగాల్లో జాతీయం, అంతర్జాతీయంగా జరుగుతోన్న ముఖ్య పరిణామాలను నోట్సు రాసుకోవాలి. అవార్డులు, పురస్కారాలు, వార్తల్లో వ్యక్తులు, నియామకాలు, పుస్తకాలు-రచయితలు, తాజా పరిశోధనలు, క్రీడలు, రక్షణ, సైబర్ సెక్యూరిటీ అంశాలు బాగా చదవాలి.

పుస్తకాలు: ఒక్కో విభాగం నుంచి ఒక పుస్తకాన్నే ఎక్కువ సార్లు చదివితే ప్రయోజనం. ఆబ్జెక్టివ్ ఇంగ్లిష్ - టూటా మెక్ గ్రాహిల్స్ లేదా చాండ్ పబ్లికేషన్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్- ఆర్.ఎస్.అగర్వాల్, జనరల్ నాలెడ్జ్ - లూసెంట్స్ తీసుకోవచ్చు.

హైదరాబాద్‌లో..

ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్
సంస్థ: ది ఎపర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎస్ఎస్-ఆఫీస్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b65e54

ఫీల్డ్ సేల్స్
సంస్థ: హమ్మీ టెక్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్, సేల్స్‌ఫోర్స్, తెలుగు మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/21cbc5

ఫీల్డ్ సేల్స్
సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/814079

వీడియో మేకింగ్/ఎడిటింగ్
సంస్థ: అప్టాగ్రిమ్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/03a74d

ఇంటీరియర్ డిజైన్
సంస్థ: ఫీనిక్స్ ఇన్నోవేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000-20,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఇంటీరియర్ డిజైన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/415e47

ఆపరేషన్స్
సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/de8262

ఇంటర్న్‌షిప్‌లు

టాలెంట్ ఎక్విజిషన్
సంస్థ: ఎవర్‌జంట్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/de7f81

ప్రోగ్రామ్ అసోసియేట్
సంస్థ: ఎడ్యుమైల్‌స్టోన్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: సేల్స్ నైపుణ్యం
☛ internshala.com/i/d64097

గుంటూరులో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: స్నాజి అలైన్
స్టైపెండ్: నెలకు రూ.5,000-12,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 1
అర్హతలు: బిజినెస్ రిసెర్చ్, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a6afda

విశాఖ, హైదరాబాద్, విజయవాడల్లో

బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్ టెలికాలింగ్
సంస్థ: మార్క్‌అప్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/91a344

వరంగల్‌లో

గ్రోత్ మార్కెటింగ్
సంస్థ: పిక్ మై వర్క్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జులై 31
అర్హతలు: గ్రోత్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/437f94

సివిల్స్‌కు సన్నద్ధత ఎలా?

బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. సివిల్స్ రాయాలని ఉంది. దానికి ఇప్పటినుంచే ఎలా సన్నద్ధం కావాలి? ఆప్షనల్ సబ్జెక్ట్ ఏది మేలు? – ఎం.చందు

■ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే సివిల్స్‌కి తయారవ్వాలనుకోవడం సరైన నిర్ణయమే. ముందుగా మీరు ప్రిలిమ్స్ పరీక్షకు జనరల్ స్టడీస్ సన్నద్ధత మొదలుపెట్టండి. జనరల్ స్టడీస్‌లో ఎకానమీ, పాలిటీ, భారత రాజ్యాంగం, హిస్టరీ, సోషియాలజీ, జనరల్ సైన్స్, జాగ్రఫీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లతో పాటు జాతీయ, అంతర్జాతీయ అంశాల్లో కరెంట్ అఫైర్స్ భాగంగా ఉంటాయి. ప్రిలిమ్స్‌లో రెండో పేపర్‌గా సీశాట్ ఉంటుంది. ఇందులో కాంప్రహెన్షన్, కమ్యూనికేషన్, లాజికల్ రీజనింగ్ అండ్ అనలిటికల్ ఎబిలిటీ, డెసిషన్ మేకింగ్ అండ్ ప్రాబ్లెమ్ సాల్వింగ్, బేసిక్ న్యూమరసీ, డేటా ఇంటర్‌ప్రెటేషన్ ఉంటాయి. ప్రతిరోజూ వార్తాపత్రికలను, ఎడిటోరియల్ పేజీ వ్యాసాలను చదివి.. నోట్స్ తయారుచేసుకోండి. పైన చెప్పిన సిలబస్‌లో ప్రామాణిక పుస్తకాలను సేకరించి, పాత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తూ ప్రణాళిక ప్రకారం చదవండి. సివిల్స్ కోసం సిద్ధమవుతూ మీరు ప్రస్తుతం చదువుతున్న డిగ్రీని అశ్రద్ధ చేయకండి. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించాక మెయిన్స్ పరీక్ష రాయాలి.

ఆప్షనల్ సబ్జెక్ట్ విషయానికొస్తే, మీరు డిగ్రీలో చదువుతున్న ఫోరెన్సిక్ సైన్స్ సబ్జెక్ట్ సివిల్స్ ఆప్షనల్ జాబితాలో లేదు. కెమిస్ట్రీ సబ్జెక్ట్, ఫోరెన్సిక్ సైన్స్‌కి దగ్గరగా ఉంటుంది కానీ, సిలబస్ పీజీ స్థాయిలో ఉంటుంది. సోషల్ సైన్స్ సబ్జెక్టులతో పోల్చినప్పుడు, కెమిస్ట్రీ లాంటి సైన్స్ సబ్జెక్టుల్లో స్కోరింగ్ అవకాశాలు కొంత తక్కువ. ఐఐటీ లాంటి సంస్థల్లో చదివిన కొంతమంది సైన్స్, ఇంజినీరింగ్ లాంటి సబ్జెక్టులతో కూడా సివిల్స్ రాసి విజయం సాధిస్తున్నారు. చాలామంది ఇంజినీరింగ్ చదివిన అభ్యర్థులు సోషల్ సైన్స్ సబ్జెక్టులను ఆప్షనల్‌గా ఎంచుకుంటున్నారు. మీకు ఆసక్తి ఉన్న సబ్జెక్టును ఎంచుకుంటే, బాగా చదివే అవకాశం ఉంటుంది. సిలబస్ నిడివి, మెటీరియల్ లభ్యత, పాత ప్రశ్నపత్రాల్లో ప్రశ్నల సరళి లాంటి అంశాల ఆధారంగా ఆప్షనల్‌ను ఎంచుకోవాలి. సివిల్స్ విజేతల ఇంటర్వ్యూలను చూస్తూ, వారిచ్చే మెలకువలను కూడా పరిగణనలోకి తీసుకొని, మీ కల నెరవేర్చుకోండి!

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

సిపెట్, చెన్నైలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు
చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్), స్కూల్ ఫర్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ఇన్ పెట్రో కెమికల్స్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
స్కిల్ డెవలప్‌మెంట్ కోర్స్ ఆన్ అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్
అర్హత: డిప్లొమా (మెకానికల్, ఆటోమొబైల్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, పాలిమర్, ప్లాస్టిక్స్) లేదా ఐటీఐ (ఫిట్టర్/ టర్నర్/ మెషినిస్ట్).
వ్యవధి: 4 నెలలు.
సీటు కేటాయింపు: ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200.
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: డైరెక్టర్ అండ్ హెచ్, సిపెట్- ఎస్ఏఆర్‌పీ- ఏఆర్ఎస్‌టీపీఎస్, టీవీకే ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై. **దరఖాస్తుకు చివరి తేదీ:** 03.08.2023.
కోర్సు ప్రారంభం: ఆగస్టు రెండో వారం.
వెబ్‌సైట్: https://www.arstps.gov.in/

బెంగళూరు ఐఐఎంలో పీజీపీఈఎం
బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంబీ) 2023-25 విద్యా సంవత్సరానికి పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఇన్ ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్ (పీజీపీఈఎం)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ప్రోగ్రామ్ వ్యవధి: రెండేళ్లు.
అర్హత: కనీసం 50% మార్కులతో డిగ్రీ. నాలుగేళ్ల పని అనుభవం. క్యాట్/ జీమ్యాట్/ జీఆర్ఈ స్కోరు సాధించి ఉండాలి. లేదా ఐఐఎంబీ టెస్ట్ రాయాలి..
ఎంపిక: జాతీయ పరీక్ష స్కోరు లేదా ఐఐఎంబీ ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-01-2024.
వెబ్‌సైట్: www.iimb.ac.in/index.php/programmes/pgpem

సీఈసీఆర్ఐ, కరైకుడిలో బీటెక్
కరైకుడిలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రో కెమికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 2023-24 విద్యా సంవత్సరానికి బీటెక్ ప్రోగ్రామ్‌లో అదర్ స్టేట్ కోటా సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
బీటెక్ (కెమికల్– ఎలక్ట్రోకెమికల్ ఇంజినీరింగ్): 5 సీట్లు
అర్హత: 10+2 (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ) లేదా తత్సమానం.
ఎంపిక: జేఈఈ (మెయిన్) 2023 ఆల్ ఇండియా ర్యాంక్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.500; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.250.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.08.2023.
వెబ్‌సైట్: https://www.cecri.res.in/Default.aspx

ఉద్యోగాలు

ఎయిమ్స్-నాగ్‌పుర్‌లో 54 ఉద్యోగాలు
నాగ్‌పుర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) 54 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్లు, మెడికల్ సోషల్ వర్కర్, టెక్నికల్ అసిస్టెంట్, ల్యాబ్ అటెండెంట్, స్టెనోగ్రాఫర్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ 12వ తరగతి/ 10+2/ డిగ్రీ/ బీఎస్సీ/ మాస్టర్స్ డిగ్రీ/ ఎంఏ.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31.07.2023.
వెబ్‌సైట్: https://aiimsnagpur.edu.in/

బాసర ట్రిపుల్ ఐటీలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు
బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)... 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి తాత్కాలిక ప్రాతిపదికన టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటన జారీచేసింది.

1. గెస్ట్ ఫ్యాకల్టీ
విభాగాలు: సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స